# BVRITH HYDERABAD

## College of Engineering for Women

### Graduation Day Celebrations – 04-08-2019




Principal **- Dr. KVN Sunitha,** Parents of Graduate student**, Chief Guest Dr. T. Papireddy, Chairman -** Telangana State Council for Higher Education, **Sri K V Vishnu Raju**, Chairman, Sri Vishnu Educational Society, **Dr. Ravichandran Rajagopal**, Vice – Chairman, SVES

epaper.eenadu.net

# సాంకేతిక రంగంలో మహిళలు పురోగమించాలి

## ఉన్నత విద్యామండలి ఛైర్మన్ పాపిరెడ్డి



పట్టాలు పొందిన విద్యార్థినులతో ఉన్నత విద్యామండలి ఛైర్మన్ పాపిరెడ్డి, కళాశాల సిబ్బంది

**బాచుపల్లి(నిజాంపేట), న్యూస్‌టుడే:** సాంకేతిక రంగంలో మహిళలు మరింత పురోగమించాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ పాపిరెడ్డి పేర్కొన్నారు. బాచుపల్లిలోని బీవీఆర్ఐటీ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో పట్టభద్రుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పాపిరెడ్డి 320 బీటెక్ విద్యార్థులకు పట్టాలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. పారిశ్రామికరంగంలో మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారన్నారు. వివిధ రంగాల్లో ప్రతిభ సాధించిన విద్యార్థినులకు ఆయన చేతుల మీదుగా బంగారు పతకాలను ప్రదానం చేశారు. విద్యా సంస్థల ఛైర్మన్ విష్ణురాజు, కళాశాల ప్రిన్సిపల్ కె.వి.ఎన్.సునీత తదితరులు పాల్గొన్నారు.

Date : 05/08/2019 EditionName : TELANGANA( HYDERABAD, QUTHBULLAPUR ) PageNo : Page 03

# సాంకేతికంగా విద్యార్థినులు అభివృద్ధి సాధించాలి



గ్రాడ్యుయేషన్ డేలో పట్టాలను అందజేస్తున్న పాపిరెడ్డి

జీడిమెట్ల, ఆగస్టు 4: సాంకేతికంగా విద్యార్థినులు మరింత అభివృద్ధి సాధించాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్, ప్రొఫెసర్ పాపిరెడ్డి అన్నారు. బాచుపల్లి, రాజీవ్ గాంధీనగర్‌లోని బీవీఆర్ ఐటీ హైదరాబాద్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నాల్గవ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ పాపిరెడ్డి విచ్చేసి 320 మంది విద్యార్థినులకు ఉత్తీర్ణత డిగ్రీ పట్టాలను అందజేశారు. పలు విభాగాలలో ఉన్నతమైన మార్కులు సాధించిన విద్యార్థినులకు బంగారు పతకాలను అందజేశారు. పాపిరెడ్డి మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, సాంకేతిక రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని సూచించారు. ప్రముఖ పరిశ్రమలలో భారతదేశ మహిళలు ఉన్నత స్థానంలో ఉన్నారని, అంతటి స్థానాన్ని విద్యార్థినులు లక్ష్యంగా ఏర్పరుచుకోవాలని అన్నారు. కళాశాల చైర్మన్ విష్ణురాజు మాట్లాడుతూ, విద్యను వినూత్నంగా అందించడం వలన కళాశాల అనతి కాలంలోనే రాష్ట్ర స్థాయిలో ప్రముఖ కళాశాలగా పేరు గాంచిందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీఎస్ సునీత పాల్గొన్నారు.

# ఘనంగా స్నేహితుల దినోత్సవం

మేడ్చల్, ఆగస్టు 4: ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని ఇక్కడ ఘనంగా జరుపుకున్నారు. చిన్నా పెద్ద తేడా లేకుండా తమ స్నేహితుల చేతులకు ఫ్రెండ్‌షిప్ డే బాండ్‌లు కట్టి తమ హర్షోల్లాసాన్ని పంచుకున్నారు.

స్నేహితుల రోజుకు ఆదివారం సెలవు కలిసి రావడంతో పలువురు తమ చిన్ననాటి స్నేహితులను కలుసుకుని తమ జ్ఞాపకాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. బాల్యం నాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఎంతో ఉల్లాసంగా గడిపారు. ఎక్కడ చూసినా ఫ్రెండ్‌షిప్ డే సందడి కనిపించింది. పట్టణంలోని స్టేషనరీ దుకాణాల వద్ద ఫ్రెండ్‌షిప్ బాండ్‌ల కోసం చిన్నారులు, యువత కోలాహలం కనిపించింది.



ఫ్రెండ్‌షిప్ బాండ్‌లను చూపుతున్న చిన్నారులు

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

కుత్బుల్లాపూర్, ఆగస్టు 4 (మనం న్యూస్): మహిళలు తాము ఎంచుకున్న రంగంలో రాణించాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మెన్ ప్రొ.పాపిరెడ్డి అన్నారు. ఆదివారం బాచుపల్లి బి.వి.ఆర్.ఐ.టి. మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నాలుగవ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు తమ శక్తిని ప్రపంచానికి చాటాలని, ఆర్థికంగా ఎదగాలన్నారు. మహిళలు ప్రగతిసాదిస్తేనే దేశం ముందజలో నడుస్తుం దన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళలు తమ శక్తిని చాటుతున్నారని భారతీయ మహిళలు దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నారన్నారు. అనంతరం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బంగారు పతకాలు అందజేశారు.



గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్‌లను విద్యార్థులకు అందజేస్తున్న దృశ్యం

మహిళా కళాశాల ద్వారా ఉత్తమ విద్యను అందజే యడంతో పాటు మహిళలను ఉన్నత విద్యావం తులుగా తీర్చిదిద్దుతున్న బీ.వి.ఆర్. ఐ.టి.కళాశాల యాజమాన్యాన్ని ఆయన అభినం దించారు. గ్రాడ్యు యేషన్ డే వేడుకల్లో భాగంగా డిగ్రీ పూర్తిచేసుకున్న విద్యార్థులకు ఉత్తీర్ణత పట్టాలను అందజేశారు. ఈ కార్యక్ర మంలో కళాశాల చైర్మెన్ విష్ణురాజు, కళాశాల సిబ్బంది, కళాశాల విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలతోనే సాంకేతికాభివృద్ధి

- ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ పాపిరెడ్డి



గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నవతెలంగాణ-హైదరాబాద్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, వారితోనే సాంకేతిక అభివృద్ధి సాధ్యమని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ పాపిరెడ్డి అన్నారు. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి ప్రధానరోడ్డులో బీవీఆర్ఐటీ హైదరాబాద్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం నాల్గో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 320మంది విద్యార్థినులకు డిగ్రీ పట్టాలను అందజేశారు. ఉన్నత మార్కులు సాధించిన వారికి బంగారు పతకాలు ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ..మహిళలు సాంకేతిక రంగంలో మరింత అభివృద్ధి సాధించి పరిశ్రమల్లో నూతన ఆవిష్కరణలు చేయాలని సూచించారు. కళాశాల చైర్మన్ విష్ణురాజు మాట్లాడుతూ.. విద్యార్థులకు వినూత్నరీతిలో బోధించడం ద్వారా విద్యార్థుల సామర్థ్యానుగుణంగా కొత్త ఆవిష్కరణ చేసే దిశగా తమ కళాశాల కృషి చేస్తున్నదని తెలిపారు. డాక్టర్ కేవీఎన్ సునీత మాట్లాడుతూ..తమ కళాశాలలో చదివిన విద్యార్థులు ప్రస్తుతం దేశ విదేశాల్లో ప్రతిభ కనబరుస్తూ సత్తాచాటుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ Mon, 05 August 2019
epaper.navatelangana.com/c/42149743

# మహిళలు సాంకేతిక రంగంలో రాణించాలి



పట్టాలను తీసుకొని కేరింతలు కొడుతున్న విద్యార్థినిలు

- ఉన్నత విద్యామండలి చైర్మన్ పాపిరెడ్డి

**మన తెలంగాణ/నిజాంపేట:** మహిళలు సాంకేతిక రంగంలో మరింత రాణించాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ పాపిరెడ్డి ఆకాంక్షించారు. నిజాంపేట కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లిలో గల బివిఆర్ఐటి కళాశాలలో మహిళా కళాశాలలో ఆదివారం నిర్వహించిన 4వ స్నాతకోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ గ్రూపుల్లో ఉత్తీర్ణత 320 విద్యార్థినిలకు పట్టాలను అందజేశారు. అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన వారికి బంగారు పతకాలతో సత్కరించారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణించడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని మరింత అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. కళాశాల చైర్మన్ విష్ణురాజు మాట్లాడుతూ విద్యను వినూత్నంగా అందించడం వల్ల అనతికాలంలోనే తమ విద్యాసంస్థకు మంచి గుర్తింపు దక్కిందన్నారు. ఇందుకు సహకరించిన విద్యార్థులు, ఉపాధ్యాయబృందానికి దన్యవాదాలు తెలిపారు. బివిఆర్ఐటి నుంచి వచ్చిన విద్యార్థులు సమాజాభివృద్ధిలో తోడ్పడాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిఎన్ సునీతతో పాటు అద్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల కేరింతలతో ఆ ప్రాంగణం మారుమ్రోగింది.

మన హైదరాబాద్ Mon, 05 August 2019
https://epaper.manatelangana.news/c/42149934



# బీవీఆర్ఐటీలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**బాచుపల్లి, వెలుగు:** బాచుపల్లిలోని బీవీఆర్ఐటీ ఇంజనీరింగ్ కాలేజ్‌లో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ పాపిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మొత్తం 320 మంది విద్యార్థినులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు అందజేశారు. అనంతరం పాపిరెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

V6 వెలుగు Mon, 05 August 2019
https://epaper.v6velugu.com/c/4

# బీవీఆర్ఐటీలో గ్రాడ్యుయేషన్ డే



విద్యార్థులకు పట్టాలను అందజేస్తున్న విద్యామండలి చైర్మన్ పాపిరెడ్డి

**నిజాంపేట్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి) :** బాచుపల్లిలోని బీవీఆర్ఐటీ హైదరాబాద్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో 4వ గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ పాపిరెడ్డి, కళాశాల చైర్మన్ విష్ణురాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యామండలి చైర్మన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలని, సాంకేతిక రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని అన్నారు. ప్రముఖ పరిశ్రమల్లో భారతదేశ మహిళలు ఉన్నత స్థానంలో ఉన్నారని తెలిపారు. 325 మంది విద్యార్థినులకు పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. కేవీఎన్ సునీత, విద్యార్థులు, ఉపాధ్యాయలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Mon, 05 August 2019
https://epaper.andhrajyothy.com/c

### సాంకేతిక పరిజ్ఞానంతో

# విద్యార్థినులు లక్ష్యాన్ని సాధించాలి

## రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ పాపిరెడ్డి



విద్యార్థినులకు పట్టాలను ప్రదానం చేస్తున్న రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ పాపిరెడ్డి

**దుండిగల్, నమస్తేతెలంగాణ :** విద్యార్థినులు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని తమలక్ష్యాన్ని సాధించుకోవాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ పాపిరెడ్డి సూచించారు. నగరశివారు, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, బాచుపల్లిలోని బీవీఆర్ఐటీ మహిళాఇంజినీరింగ్ కళాశాలలో నాలుగవ స్నాతకోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉన్నతవిద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ పాపిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో బీటెక్ పూర్తిచేసిన 320 మంది విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా భారతదేశానికి చెందిన మహిళలు ప్రముఖ పరిశ్రమలు నిర్వహిస్తున్నారని, వారిని ప్రేరణగా తీసుకొని విద్యార్థినులు ముందుకు సాగాలన్నారు. అంతకు ముందు ఆయావిభాగాల్లో ప్రథమస్థానంలో నిలిచిన విద్యార్థులకు పతకాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ విష్ణురాజు, ప్రిన్సిపాల్ డా, కేవీఎన్ సునీతలతో పాటు విద్యార్థినులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.


Mon, 05 August 2019
నమస్తే తెలంగాణ హైదరాబాద్ https://epaper.ntnews.com/c/42149645

# ఘనంగా బివిఆర్ ఐటి గ్రాడ్యుయేషన్ డే




**కుత్బుల్లాపూర్ (ఆదాబ్ హైదరాబాద్ )** నిజాంపేట్ కార్పొరేషన్ ,బాచుపల్లి పరిధి బివిఆర్ఐటి మహిళా కళాశాలల్లో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మ న్ ప్రొఫెసర్ పాపిరెడ్డి హాజరయ్యారు .అనంతరం 320 విద్యార్థినులకు డిగ్రీ పట్టాలతో పాటు ప్రతి విభాగంలో ఉన్నతమైన మార్కులు సాధించిన విద్యార్థినిలకు బంగారు పతకాలను అందజేశారు .కళాశాల చైర్మన్ విష్ణురాజు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అందరితో కలిసి మం చి బంధాలు కలిగి ఉండాలన్నారు .కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కెవిఎన్ సునిత ,ఉపాధ్యాయులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు .

ఆదాబ్ హైదరాబాద్
Mon, 05 August 2019
epaper.aadabhyderabad.in/c/42150478